# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

## క్రైస్తవ మాసపత్రిక

FEBRUARY - 2018

సంవత్సర చందా రూ. 50/-

## టి.వి. ద్వారా క్రీస్తు సంఘముల సువార్త పరిచర్యలు

సత్యవాణి

ఆదివారం సాయంత్రం : 6.00 గంటలకు శుభవార్త

బుధవారం సాయంత్రం : 6.30 గంటలకు రక్షణ

గురువారం మధ్యాహ్నం : 2.30 గంటలకు రక్షణ

ప్రతిరోజు ఉదయం : 7.30 ని॥ కాంతి ఛానల్‌లో

ప్రతిరోజు మధ్యాహ్నం : 3.30 ని॥ కాంతి ఛానల్‌లో

ప్రసంగీకులు : జాషువా గూటం
రిక్కీ గూటం
రోనీ గూటం

**Youtube లో satyavanichurchofchrist.com**

పై కార్యక్రమములను చూడండి

మీ బంధుమిత్రులను కూడా ప్రోత్సహించండి.

ఉచిత బైబిలు కోర్సు కొరకు మాకు ఈరోజే వ్రాయండి

**SATYA VANI**

**P.O.BOX. 80, KAKINADA**

**PIN : 533004. Ph : 0884 - 2363722**

**98489 98547, www.satyavanicoc.com**

# సత్యవాక్కు

THE WORD OF TRUTH

P.O. Box - 80, Kakinada, A.P. 533 001.

Ph : 0884-2363722 Cell : 98489 98547

Editor

**JOSHUA GOOTAM**

Pleading for Restoration of First Century Christianity

**సంపుటి - 39** | **ఫిబ్రవరి - 2018** | **సంచిక -7**


## దేవుని వాక్యము

### ( The Word of God )

బైబిలు దేవుని వాక్యమై యున్నది. దేవుని వాక్యము బైబిలు అయియున్నది. బైబిలు శత్రువులు కొందరు బైబిలులో దేవుని వాక్యము ఉన్నది అని చెబుతు యుంటారు. అంటే బైబిలు అంతయు దేవుని వాక్యము కాదుగాని దానిలో కొంత మానవుల మాటలు కలసి యున్న వని వారి యర్థము. అయితే కొంతకాదు గాని,ప్రతి లేఖనము దైవావేశము వలన కలిగినదని అపొ.పౌలు చెప్పుచున్నాడు (2 తిమో 3:16).

ప్రతి లేఖనము దైవావేశము వలన కలిగినదని చెప్పుటలో మానవులు లిఖించిన ప్రతి సంగతి దైవావేశము వలన కలిగినదని యనవచ్చునని కొందరు భావింతురు. అట్లయినప్పుడు ఈ వచనము యొక్క సందర్భమును మనము గమనించ వలసి యున్నది. పౌలు తిమోతికి ఏమి వ్రాసెను? "క్రీస్తు యేసు నందుంచ వలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థ మైన జ్ఞానము నీకు కలిగించు టకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను

బాల్యము నుండి నీవెరుగుదువు... దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది (2తిమో3:15-17).

తిమోతియు, అతని బంధువులును పరిశుద్ధ లేఖనము లను ఎరిగి యుండిరి. అనేక శతాబ్దముల తరబడి అవి దేవుని ప్రజలచే పరిశుద్ధ లేఖనములని పరిగణింప బడుచుండెడివి. ఏలయనగా "ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి" (2 పేతురు 1:21). అందువలన క్రొత్త నిబంధన లేఖకుడెవరైననను పాత నిబంధనలోని వచనములను ఎత్తిచెప్పుచున్నప్పుడు అవి మానవ కల్పితములు గాక దైవ ప్రేరేపణచే కలిగినవనెడి నిర్ధారణ కలిగి యుండెడి వారు.

అపొ.కా. 1:16లో "సహోదరులారా, యేసును పట్టుకొనినవారికి త్రోవచూపిన యూదాను గూర్చి పరిశుద్ధాత్మ దావీదు ద్వారా పూర్వము పలికిన లేఖనము నెరవేర వలసియుండెను" అని పేతురు పలికెను. తరువాత, కీర్తనల గ్రంథములో యూదాను గూర్చి వ్రాయబడిన సంగతిని అతడు ఎత్తి చూపించి, పాత నిబంధన దైవావేశము వలన కలిగిన గ్రంథమని మనకు ధృవపరచెను.

మోషే వ్రాసిన లేఖనములు దైవావేశములని యేసుక్రీస్తు ధృవపరచెను: "మీరాశ్రయించు చున్న మోషే మీ మీద నేరము మోపును. అతడు నన్ను గూర్చి వ్రాసెను గనుక మీరు మోషేను నమ్మినట్టయిన నన్నును నమ్ముదురు. మీరతని లేఖనములను నమ్మనియెడల నామాటలు ఏలాగు నమ్ముదురు?" అని యేసు పలికెను (యోహాను 5:46, 47). క్రొత్త నిబంధనను వ్రాసిన

అపొస్తలేతర లేఖకులు పాత నిబంధన లేఖనములన్నిటిని నమ్మిరి. వారు మోసగించబడిన యెడల వారు పరిశుద్ధాత్ముని ప్రేరణ కలిగి యుండలేదు, యేసు చెప్పినరీతిగ వారు సర్వ సత్యములోనికి నడిపింపబడి యుండలేదు (యోహాను 16:13, 14:26).

యోనా మూడు రేయింబగళ్ళు పెద్ద చేప కడుపులో యుండుట యధార్థమని యేసు ధృవపరచెను (మత్తయి 12:39-41). నోవహు కాలమందు కలిగిన గొప్ప జల ప్రళయము యధార్థమేయని యేసు బోధించెను (మత్తయి 24:37-39). సొదొమ, గొమొఱ్ఱాల నాశనము కూడ యధార్థమని యేసు ధృవపరచెను (మత్తయి 10:15). పాత నిబంధన సంగతులు యధార్థమని క్రొత్త నిబంధన లేఖకులు ధృవపరచిన వాటన్నిటిని గూర్చి మనము చెప్పుకొనుటకు సమయము చాలదు. బైబిలు అంతయు దేవుని వాక్యమని అద్భుతముల ద్వారా, సూచక క్రియలు ద్వారా మనకు ధృవపరచబడియున్నది. ఆకాశము, భూమి గతించిపోవును గాని దేవుని వాక్యము నిలిచియుండును (మత్తయి 24:35). సర్వ శరీరులు గడ్డిని పోలినవారు, వారి అందమంతయు గడ్డిపువ్వువలె ఉన్నది; గడ్డి ఎండును, దాని పువ్వునురాలును, అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడును నిలుచును అని పేతురు వ్రాసెను (1 పేతురు 1:25).

బైబిలులోని కొన్ని వచనములను చదివి కొందరు దానిని శంకించుదురు. ఉదాహరణకు : దేవుడు లేడని బుద్ధిహీనులు తమ హృదయములో అనుకొందురు అని కీర్తనలు 14:1లో వ్రాయబడి యున్నది. ఇదిగో, దేవుడు లేడని బైబిలు చెప్పుచున్నదిగదా? యని కొందరు వాదించెదరు. బైబిలులో వ్రాయబడిన ప్రతిమాటయు దైవావేశము వలన వ్రాయబడినను, అందున్న మాటలన్నియు దేవుడు

పలికినవి కావు. బుద్ధిహీనులు దేవుడు లేడని తమ హృదయములో అను కొందురు అని దేవుని వాక్యము చెప్పు చున్నది. అయితే బుద్ధిహీనుని మాటను నేను నమ్మను. సరిగదా బుద్ధిహీనుడు తన హృదయములో అనుకొనునది సత్యమని దేవుడు ధృవీకరించలేదు.

మనుష్యులు పలికిన మాటలు, అపవాది పలికిన మాటలు కూడ బైబిలు నందు పరిశుద్ధాత్మ ప్రేరేపణ కలిగిన లేఖకులచే వ్రాయబడినవి. మనము దేవుని యందును, ఆయన గ్రంథమందును నమ్మిక గలవారము. అయితే ఆనావావేశ మానవులు, అపవాది మొదలగువారు అందు చెప్పిన వాటిని మనము నమ్మ నక్కరలేదు. సాతానుడు ఆదాము హవ్వలతో చేసిన సంభాషణ ఆదికాండము మూడవ అధ్యాయములో వ్రాయబడియున్నది. అతడు వారితో సంభాషణ చేసిన సంగతి యధార్ధమని నేను నమ్ముచున్నాను. అయితే దేవునికి అవిధేయత చూపినను మీరు చావనే చావరు... మీకన్నులు తెరుపబడి మీరు దేవతలై యుందురు అని అతడు చెప్పిన మాటలు బైబిలునందు వ్రాయబడినను అతని మాటలలో నాకు నమ్మికలేదు. ఎందువలన? సాతానుడు మోసగాడని దేవుని గ్రంధము మనకు బోధించుటవలన.

యోబు గ్రంధము మొదటి రెండు అధ్యాయములలోను అపవాది పలికిన సంగతులు వ్రాయబడి యున్నవి. అతడేమి పలికెనని బైబిలు చెప్పుచున్నదో అది సత్యమని నేను అంగీకరింతును అయితే అతడు చెప్పిన దానిని నేను నమ్మను. గాని దేవుడు చెప్పిన దానినంతటిని నేను నమ్ముదును, బైబిలు చెప్పినదంతటిని నేను నమ్ముదును. మనుష్యులు ఏమి చెప్పారని బైబిలు చెప్పుచున్నదో దానిని నమ్ముదును. అట్లే అపవాది సంగతి కూడాను.

బైబిలును చదువునప్పుడు సందర్భమును గ్రహించి చదువవలెను.

బైబిలునందు నీవు చదువు మాటలు ఎవరు పలుకుచున్నారు? దేవుడా? దైవావేశము కలిగిన మానవుడా? లేక మరొకడా? ఈ సంగతులను గమనించుము. బైబిలు గ్రంథములోని ప్రతి మాటయు దైవప్రేరపణ చొప్పున వ్రాయబడినదని గమనించుము. అయితే అందున్న మాటలన్నియు దైవ ప్రేరేపణ కలిగిన వారే పలికిన మాటలు కాదని కూడ గమనించుము. అయితే అట్టి సంగతులు బైబిలునందు ఎందుకు వ్రాయబడవలెను? అనే ప్రశ్న మీకు రావచ్చును. ఆయా మాటలు పలికిన వారి తత్వము బయలు పరచ బడునట్లు, వారి ద్వారా మనమొక పాఠమును నేర్చుకొనునట్లు అవి వ్రాయబడెను. అవి దృష్టాంతములు గాను, మనకు బోధనకలుగుజేయు నట్లుగాను అందు వ్రాయబడెను.

నిజదేవునియొక్క తత్వమును మానవులకు బయలుపరచుటకు బైబిలు గ్రంధము వ్రాయబడి యున్నది. మానవుల యెడల దేవునికి గల ప్రేమను బయలు పరుచుటకు ఆ పరిశుద్ధ గ్రంధమును దేవుడు మనకిచ్చెను. మనము ఈ జీవితము లోను తదనంతరము కూడ దీవించ బడవలెనంటే బైబిలు గ్రంధము దేవుని వాక్యమని విశ్వసించి దానిని పఠించవలెను.

దేవుడు మానవులను ఎంతో ప్రేమించి తన ఏకైక కుమారుడగు యేసుక్రీస్తును ఈ లోకమునకు పంపెను. ఆయన సిలువపై తన రక్తమును కార్చెను. సమాధి చేయబడెను. మూడవ దినమున తిరిగి లేచెను. పరమునకు వెళ్ళెను. నీవు యేసునందు విశ్వాసము ముంచుము, పాపముల విషయమై మారుమనస్సు నొందుము. క్రీస్తులోనికి ముంచడము బొంది నీ పాపములను కడిగి వేసికొనుము. క్రీస్తు వాక్యమును నమ్మకముగా చాటించుము.

# జీవాధిపతి

## (The Prince of Life)

అపొ.కా. 3వ అధ్యాయములో పుట్టినది మొదలు కుంటివాడయిన ఒక మనుష్యుడు పేతురు, యోహానులను భిక్షమడిగెను. "నజరేయుడైన యేసు నామమున" ఆ మనుష్యుడు స్వస్థత నొందెను. "వాడు దిగ్గున లేచి నిలిచి నడచెను, నడచుచు గంతులు వేయుచు, దేవుని స్తుతించుచు వారితో కూడా దేవాలయములోనికి వెళ్లెను" (అపొ.కా. 3:8). ఈ అద్భుతమైన కార్యము ప్రజలు పేతురు యొద్దకు వెళ్ళుటకు కారణమయ్యెను. పేతురు ఈ అవకాశమును వినియోగించుకొని వారికి యేసుని గూర్చి బోధించెను.

ఈ బోధలో పేతురు చాలా ఆసక్తికరమైన అంశమును బోధించెను. అపొ.కా.3:15లో అతడు ఈ విధముగా అనెను.:"మీరు జీవాధిపతిని చంపితిరి గాని దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెను. అందుకు మేము సాక్షులము" పేతురు చెప్పిన ఆసక్తికరమైన మాటలను మరియు విరుద్ధమైన భావములను గమనించండి. "మీరు జీవాధిపతిని చంపితిరి".

మత్తయి 16:18లో యేసు ఈ విధముగా చెప్పెను. "ఈబండమీద నా సంఘమును కట్టుదును. పాతాళలోక ద్వారములు (మృత్యుబంధకములు) దాని యెదుట నిలువనేరవనెను". సంఘము పై మృత్యువుకు ఏ విధమైన శక్తిలేదని యేసు చెప్పెను. మృత్యువు పై యేసుక్రీస్తు యొక్క శక్తి ఆయన మార్థతో చెప్పునపుడు కనబడెను. "పునరుత్థానమును జీవమును నేనే, నా యందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును. బ్రతికి నా యందు విశ్వాసముంచు ప్రతీవాడు ఎన్నటికి చనిపోడు" (యోహాను 11:24 –26). యోహాను 10:10లో యేసు

ఈ విధముగా చెప్పెను. "గొఱ్ఱెలకు జీవము కల్గుటకును అది సమృద్ధిగా కల్గుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను". యోహాను 6:63లో యేసు ఈలాగు చెప్పెను. "నేను మీతో చెప్పుమాటలు ఆత్మయు జీవమునై యున్నవి".

ఆది కాండము 3:15లో "మరియు నీకును స్త్రీకిని నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీద కొట్టును నీవు దానిని మడిమె మీద కొట్టుదువు". ఇక్కడ మరణముపై విజయమును గూర్చి ప్రవచించినట్లుగా మనము చూడగలము (రోమా 1:4). "క్రీస్తు పరిశుద్ధమైన ఆత్మను బట్టి దేవుని కుమారునిగా ప్రభావముతో నిరూపింపబడెను... ఎట్లనగా మృతులలో నుండి పునరుత్థానుడగుట ద్వారా". "నేను మొదటి వాడను కడపటి వాడను జీవించువాడను మృతుడనైతిని గాని ఇదిగో యుగ యుగములు సజీవుడనై యున్నాను. మరణము యొక్కయు పాతాళము యొక్కయు తాళపుచెవులు నా స్వాధీనములో నున్నవి (ప్రకటన 1:18). జీవాధిపతిని చంపివేయుట ఎంత విరుద్ధము!

ఆ విజయము మనకు కూడా కలుగును. పౌలు ధైర్యముగా ఇట్లు చెప్పియున్నాడు. "మరణమా నీ విజయమెక్కడ? మరణమా నీ ముల్లెక్కడ? యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక! (1 కొరింథీ 15:55-57). కాబట్టి సహోదరులారా పరిశుద్ధమును దేవునికి అనుకూలమునై సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను (రోమా 12:1).

- డాన్ వాకర్

# "నాకు టైమ్ లేదు!"

## (I don't have Time)

దేవుని సేవింపకుండుటకు మానవులు అనాదినుండే సాకులు చెప్పుచునే యున్నారు. దేవుని సేవించుటకు ఆయనకు లోబడకుండా యుండుటకు చాలమంది, "నాకు టైమ్‌లేదండీ" యని సాకులు చెబుతారు. దేవుని గూర్చి వారికి టైమ్ లేనట్లే, వారిని గూర్చి దేవునికి టైమ్ లేకపోతే వారికి దుర్గతియే సంభవించును. మాకు టైమ్ లేదని వారు చెప్పే కొన్ని సంగతులను (సాకులను) దిగువ గమనించుదాం.

1. **"దేవుని వాక్యాన్ని చదవడానికి నాకు టైమ్ లేదు"** : యిలా చెప్పేవారు వార్తాపత్రికలను గంటల తరబడి తిరగవేస్తారు. మరియు సినీమాహాల్లోను, టివీ ముందు కూర్చుని ఎంతటైమైనా గడిపేస్తారు. అయితే క్రైస్తవులు దేవుని వాక్యాన్ని తప్పక చదవాలని బైబిలు బోధించు చున్నది. "నేను వచ్చువరకు చదువుట యందును, హెచ్చరించుటయందును, బోధించుటయందును జాగ్రత్తగా ఉండుము" (1తిమోతి 4:13). వారు క్రమముగా దేవుని వాక్యాన్ని చదవాలి (2 తిమోతి 2:15; 2పేతురు 1:5; యోహాను 12:48). క్రైస్తవులు దేవుని వాక్యాన్ని ధ్యానించాలి. "నేడు నేను నీకు ఆజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి, నీ యింట కూర్చుండునప్పుడును, త్రోవను నడుచునప్పుడును, పండు కొనునప్పుడును, లేచునప్పుడును వాటిని గూర్చి మాటలాడవలెను; సూచనగా వాటిని నీ చేతికి కట్టుకొన వలెను. అవి నీ కన్నుల నడుమ బాసికమువలె ఉండవలెను. నీ యింటి ద్వారబంధముల మీదను నీగవునుల మీదను వాటిని వ్రాయవలెను" అని దేవుడు ఇశ్రాయేలీయులను ఆజ్ఞాపించెను (ద్వితీ 6:6-8). కీర్తన 1:1,2; 2తిమో 4:15 కూడా చదువుము. మన శరీరములకు

ఆహారము ఎట్లవుసరమో, దేవుని వాక్యాన్ని చదువుట, ధ్యానించుట మన ఆత్మలకు అంత అవుసరము. దేవుని వాక్యాన్ని చదువుటకు సమయం లేదని చెప్పుట మనకు తగునా?

**2. "పరిశుద్ధులతో కలిసి ఆరాధించుటకు నాకు టైమ్‌లేదు" :** యిలా చెప్పేవారు వారం దినములు తమ వృత్తులను చేసుకొనుటకు వారికి టైమ్‌ఉంటాది. అంతేకాదు తమ మిత్రులతో విలాసంగా కాలం గడిపేస్తు యుంటారు. గనుక ఈ జీవితంలో ఏది ప్రాముఖ్యమో ముందు నిర్ణయించు కోవాలి. సాంఘిక సంగతులా? లేక ఆత్మీయసంగతులా? పరిశుద్ధులతో సమాజముగా కూడుకొనుట యనునది ఒక ఆజ్ఞ (హెబ్రీ 10:24,25). ఆత్మీయముగా హెచ్చరింపబడుటకది అత్యవుసరము (హెబ్రీ 10:23-25). పరిశుద్ధులతో ఆరాధనకు కూడుకొనక పోతే కలుగు పర్యవసానము భయంకరము (హెబ్రీ 10:26-31; రోమా 6:23; యాకోబు 4:17). మనము వారానికి ఒకటి, రెండు మారులు కూడుకోవాలని ఆజ్ఞా పించుటలో దేవుడు అన్యాయస్థుడు కాడు. ప్రతివారంలోను 168 గంటల సమయుమున్నది. దానిలో ప్రతి ఆదివారం దేవునికి కనీసం రెండు గంటల సమయం కేటాయించలేమా? దేవుని కొరకు ఆ మాత్రం సమయం లేదని నీవు చెప్పుట సమంజసమా?

**3."యితరులకు సహాయం చేయడానికి నాకు సమయం లేదు" :** అవుసరములలో యున్నవారికి సహాయపడాలని దేవుని గ్రంథము చెబుతున్నది (సామె 29:7; కీర్తన 82:3,4; మత్తయి 25:31-36; గలతీ 6:10). మంచి సమరయుని కథనములో అవుసరములో యున్న వారికి మనం తప్పక సహాయపడాలని యేసు మనకు బోధించారు (లూకా 10:25-37). యాకోబు ఇట్లు చెప్పుచున్నాడు: "తండ్రియైన దేవుని యెదుట పవిత్రమును నిష్కళంకము నైన భక్తియేదనగా - దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి యిబ్బందిలో పరామర్శించుటయు,

ఇహలోక మాలిన్యము తన కంటకుండ తన్ను తాను కాపాడు కొనుటయునే" (యాకోబు 1:27). బీదలకు సహాయపడుట ఎల్లప్పుడు ఉండును అని యేసు సూచించారు (మత్తయి 26:11). దేవుని బంగారు సూత్రమైన మత్తయి 7:12ను అనుసరించుటకు మనకు టైమ్ లేదా?

**4. "నశించుపోవుచున్న వారికి సువార్త చెప్పుటకు నాకు టైమ్ లేదు"** : ఎవరో ఒకరు మనకు సువార్త నందించి యుండకపోతే మనం ఎక్కడ యుందుము? నశించిన వారిని వెదకి రక్షించుటకు యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చెను (లూకా 19:10). మనం ఆయన అడుగుజాడలలో నడవాలని ఆజ్ఞాపింపబడితిమి (1 పేతురు 2:21; యోహాను 14:15). మనం సమస్త జనాంగములను యేసుకు శిష్యులనుగా చేయాలి (మత్తయి 28:18-20; మార్కు 16:15-16). "జ్ఞానము గలవారు ఇతరులను రక్షించుదురు" (సామె 11:30). గనుక సాకులు చెప్పుట మాని దేవుని పనిలో ముందుకు సాగుదాం.

-డగ్లస్ హేరిస్.

## పదిమంది కన్యకలను గూర్చిన ఉపమానము
## ( The Parable of the Ten Virgins)

**పరిచయము :**

1. ఈ ఉపమానము యొక్క అసలు సందర్భము ఈలోకాంతము, యేసుక్రీస్తు యొక్క రెండవ రాకడను గూర్చినట్టిది (మత్తయి 24:36-51).

ఎ. ఈ సందర్భమును పురస్కరించుకొని యేసుక్రీస్తు మూడు ఉపమానములు చెప్పారు. అవి పది తలాంతులు, గొప్పతీర్పు, పదిమంది కన్యకలు అనునవి.

2. పదిమంది కన్యకల ఉపమానము తూర్పుదేశస్థుల వివాహా చారమును అందముగా చిత్రీకరించు చున్నది.

ఎ. ఈ అందమైన జీవితాను భవముతో నిత్యత్వము యొక్క విషాదమును

గూర్చిన హెచ్చరిక ఇయ్యబడినది.

బి. పెండ్లికుమార్తెను ఆమె పరివారములో యున్న పదిమంది కన్యకలను ఊహించుకొనుము.

సి. పెండ్లికుమార్తెను తన యింటికి తీసికొని వెళ్లుటకు వచ్చు చున్న పెండ్లికుమారుని గూర్చి ఆలోచించుము.

డి. అతని మిత్రులు అతనితో యుందురు. పెండ్లికుమార్తె యొక్క మిత్రులు, ఇతరులు కూడ ఆపరి వారముతో సరదాగా యుందురు.

ఇ. సాధారణముగా వివాహ విందు రాత్రి సమయమందు జరిగించ బడేది. అది చాలాసేపు కొన సాగించ బడేది (ఉదా: యాకోబు, లేయాల వివాహము, ఆదికా. 29:21–25).

3. యేసు ఈ ఉపమానము చెప్పగా అపొస్తులులు ఆలకించుచుండిరి :

ఎ. ఈ ఉపమానము మొదట వారికి వర్తించెను.

బి. నిజానికి ఈ ఉపమానము అందరికీ ఇప్పుడు వర్తించును.

సి. పదిమంది కన్యకలను గూర్చిన ఉపమానము క్రైస్తవేతరులకు వర్తించదు.

4. ఈ ఉపమానము యొక్క ఉద్దేశ్యము 13వ వచనములో కనబడును. "ఆ దినమైనను ఆగడియ యైనను మీకు తెలియదు గనుక మెలకువగా యుండుడి :

ఎ. ఇందులో ముఖ్యమైన మాట మెలకువగా యుండుడి.

బి. ఈ ఉపమానములో క్రీస్తు మరల రావడం కొంత ఆలస్యము కావచ్చుననే భావము ఇమిడియున్నది. గనుక మెలకువగా యుండి, సిద్ధపడి యుండుటకు ఆవశ్యకము.

5. క్రీస్తు రెండవ రాకడ ఖచ్చితము. గాని ఆయన వచ్చు సమయము ఎవరికీ తెలియదు (మత్తయి 24:36).

ఎ. తేదీలు నిర్ణయించు వారందరు తప్పు చేయుచున్నారు.

బి. అందువలన క్రైస్తవులు మెలకువగా యుండాలి.

1. ఉపమాన వివరణ : (1వ)

1. పరలోక రాజ్యము క్రీస్తు సంఘము రెండు సరిసమానమే.

2. యూదులు పదిసంఖ్యను పరిపూర్ణతను సూచించునని తలంచిరి. ఉదా: 10మంది యూదులున్నట్లయితే వారు సమాజమందిరమును స్థాపింప బాధ్యులు. ఎల్కానా తన భార్యయైన హన్నాతో పదిమంది కుమారుల కంటె నేను నీకు శ్రేష్ఠమైన వాడను కానా? యని ప్రశ్నించెను. 1సమూ 1:8).

3. కన్యకలు పవిత్రులు, సత్ప్రవర్తనులు, అందువలన వారు దేవుని బిడ్డలుగా గుర్తింపనగును (2 కొరింథీ 1:2).

4. పదిమంది కన్యకలు సువార్తకు లోబడు వారందరికీ గురుతుగా యున్నారు.

5. దివిటీలు సాధారణంగా మట్టితో చేయబడిన దివ్వెలు.

6. ఈ ఉపమానములో పెండ్లి కుమారుడు యేసు క్రీస్తుకు సాదృశ్యముగా యున్నాడు.

బి. 2-4 వచనములు :

1. పదిమంది కన్యకలలోను కొందరు బుద్ధిగలవారు, కొందరు బుద్ధి లేని వారని చెప్పబడినది. వారిలో ఎవరు అనీతిమంతులని చెప్పబడ లేదు.

2. బుద్ధిగలవారు సిద్ధపడి యున్నారు, బుద్ధిలేని వారు సిద్ధపడలేదు.

3. ఆ కన్యకలందరు ఆరంభములో సిద్ధపాటును ప్రదర్శించి తమతో కొంత నూనె తీసికొనిపోయిరి. అయితే బుద్ధిలేని వారు పెండ్లి కుమారుని రాక ఆలస్యమును గూర్చి సిద్ధపడలేదు. గనుక సరి పడినంత నూనె తీసికొని పోలేదు.

4. గనుక 'నూనె' సిద్ధపాటును సూచించుచున్నది. క్రీస్తు యొక్క రెండవ రాకడను గూర్చి సరిపడినంత సిద్ధపాటు లేక సరిపడ నంత సిద్ధపాటును నూనె సూచించు చున్నది.

సి. 5 వచనము

1. పెండ్లి కుమారుడు వచ్చే

సమయము ఎవరికీ తెలియదు. గనుక వారు కనిపెట్టుచుండిరి. ఈ కనిపెట్టుట క్రీస్తు కొరకు క్రైస్తవు లందరు క్రీస్తు రెండవ రాకడ కొరకు చేయవలసినదే.

2. ఆ పదిమంది కన్యకలు కునికి నిద్ర పోవుచుండిరి; పెండ్లి కుమారుని రాక సమయము ఎరుగనందున అలసిపోయి మెల్లగా నిద్రలోనికి పోయిరి. అదే రీతిగా క్రీస్తు ఎప్పుడు మరలావచ్చునో తెలియక నేటి క్రైస్తవులు తమ పనులలో కొన సాగుచు యున్నారు (మత్తయి 24:36-39).

**డి. 6వ వచనము :**

1. 'అర్ధరాత్రివేళ', అనుకొనని గడియలో పెండ్లి కుమారుడు వచ్చెను.
2. 'పెండ్లి కుమారుడు వచ్చుచున్నాడు' అను ప్రకటన కన్యకలలో ఎవరు చేయలేదు. అదేరీతిగా క్రీస్తు సంఘము కూడా ఆయన ఎప్పుడు వచ్చునో చెప్పలేదు.
3. తదుపరి సిద్ధపాటు కొరకు తరుణము యేమీ లేకుండెను. వారు ఎదురు చూచుచున్న సంఘటన సంభవించుచున్నది.

**ఇ. 7-9వ వచనము :**

1. నిద్ర నుండి లేచిన తరువాత మాత్రమే నూనెలేమిని గూర్చి వారు తెలిసికొనిరి.
2. అయిదు మంది కన్యకలు ముందు కొంతమట్టుకు సిద్ధపడినను వారు సరిపడినంతగా సిద్ధపడలేదు.
3. బుద్ధిగలవారు లేని వారి కిచ్చుటకు తమ యొద్ద నూనె లేకపోయెను.
4. నిజానికి బుద్ధి లేని వారి యొక్క ఉద్దేశ్యములు మంచివే. అయితే మంచి ఉద్దేశ్యము లొక్కటే సరిపోవు. అవి వ్యర్ధమాయెను.

**ఎఫ్. 10-13వ వచనములు :**

1. పదవ వచనములో ముఖ్యమైన మాట సిద్ధపాటు! సిద్ధపడి యున్న వారు మాత్రమే పెండ్లి విందులో ప్రవేశించుటకు అనుమతి ఇయ్యబడెను.
2. అంతట తలుపు వేయబడెను. లోపల యున్న వారందరు

విందులో చేర్చబడిరి, బయటనున్న వారందరు విందునకు బహిష్కరింపబడిరి. ఉదా: నోవహు నిర్మించిన ఓడ తలుపును దేవుడు మూయగా బయటనున్నవారందరు బహిష్కరింపబడిరి (ఆది.కా. 7:16).

3. ఆలస్యముగా వచ్చిన వారిని గుర్తించుటకు ప్రభువు నిరాకరించెను; వారెవరో ఆయనకు తెలిసినా వారికి ప్రవేశము లేక పోయెను.

4. బుద్ధిలేని కన్యకలు దగ్గరగానే వచ్చారు గాని వారు బయటనే ఉండిపోయారు.

5. ఈ ఉపమానము యొక్క ప్రయోజనము 13వ వచనములో గుర్తించనగును. కనిపెట్టు, ఓరిమితో కనిపెట్టు, రెండవ రాకడ కొరకు సిద్ధపడియుండు!

2. నేర్చుకొన దగిన పాఠములు :

ఎ. ప్రాథమిక సిద్ధపాటు, దాని కొనసాగింపు అత్యవసరము.

బి. దాటిపోయిన తరుణములను ఎవడు తిరిగి తెచ్చుకోలేడు.

సి. నశించిన వారి ఆవేదన వలన దేవుని తత్వములో మార్పువుండదు.

డి. పరలోక ద్వారములోనికి ప్రవేశించాలంటే విశ్వాసము, క్రియలు కూడ అత్యవసరము (యాకోబు 2:17,20,24,26).

ఇ. కాలాంతమందు సిద్ధపడి యుండలేని వారిని ఎవరు రక్షించలేరు. రక్షణ వ్యక్తిగత బాధ్యతయై యున్నది

ఎఫ్. నైతిక సద్వర్తనము వలన మాత్రమే పరలోక ప్రవేశము కొరకు సరిపోదు.

జి. విశ్వాస భ్రష్టత్వములో పడుట సాధ్యమే (1 కొరింథి 10:12).

హెచ్. యేసు తిరిగిరాగా తలుపు మూయబడును; రక్షింపబడిన వారు మాత్రమే లోపల యుందురు. మిగతావారందరు బయటకు త్రోసి వేయబడుదురు.

ఐ. క్రైస్తవులమని చెప్పుకొనినంత మాత్రమున పరలోక ప్రవేశము దొరకదు (అపొ.కా. 5:1-10).

జె. అంత్యదినమందు పరలోక ప్రవేశము కొరకు తాము తగు

రీతిగా సిద్ధపడ్డారో లేదో దేవుని ప్రజలు నిర్ణయించుకోవాలి. (2 కొరింథీ 13:5).

**ముగింపు :**

1. విచారం యేమంటే యేసు మరల వచ్చినప్పుడు కొందరు క్రైస్తవులు కూడ నశించుదురు (2 పేతురు 2:20-22; లూకా 8:6-7, 13,14).
2. లౌకిక తత్త్వము క్రైస్తవ్యము నుండి వేరు చేయును. దాని వలన దేవుని ప్రజలలో కొందరు నాశనము పాలగుదురు (యాకోబు 4:4).
3. దేవుని బిడ్డయైన ప్రతివాడు మొదట దేవుని వాక్యమును వెదకాలి (మత్తయి 6:33).
4. అందువలన క్రైస్తవులు లేఖనములను బట్టి తమ్మును తాము పరీక్షించుకోవాలి (1 కొరింథీ 11:31).

- లూయిస్ రష్మోం

# మేకలతో వెళ్లవద్దు

## (Don't go with the Goats)

కడవరి తీర్పును మన ప్రభువైన యేసుక్రీస్తు చాల విపులముగా మనకు చిత్రీకరించారు. మత్తయి 25:31-46 ఆ తీర్పు యొక్క వర్ణన మనకు లభిస్తాది. ఆ కడవరి తీర్పులో ప్రతి మానవుడు నిత్యజీవమునకు గాని లేదా నిత్యనరకమునకు గాని పోవునట్లు తీర్పుతీర్చబడును. ఆ గొప్ప దినమందు అందరికి తీర్పు తీర్చువాడు ప్రభువైన యేసుక్రీస్తే. "ఎందుకనగా తాను నియమించిన మనుష్యునిచేత భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొక దినమును (ఆయన) నిర్ణయించి యున్నాడు. మృతులలోనుండి ఆయనను లేపినందున దీని నమ్ముటకు అందరికిని ఆధారము కలుగజేసి యున్నాడు" (అపొ.కా. 17:31).

క్రీస్తు తన మహిమలో మనుష్యులందరికి తీర్పు తీర్చుటకు వచ్చునప్పుడు ఆయన తన పరిశుద్ధ మాతలందరితో కూడ వచ్చును. మరియు ఆయన తన మహిమగల సింహాసనము

మీద ఆసీనుడై యుండును. ప్రస్తుతము తన తండ్రియైన దేవుని యొక్క కుడి పార్శ్వమున సింహాసనాసీనుడై ఆయన యున్నారు. అది కృపా సింహాసనము. అక్కడకు మనము ధైర్యముతో సమీపించగలము. అది పరిపాలించు సింహాసము, అది తన తండ్రియైన దావీదు సింహాసనము. అక్కడ నుండి ఆయన సర్వాధికారముతో పాలించు చున్నారు.

ఆఖరి దినమందు ఆయన ఆసీనుడైయుండునది మహిమగల ఆయన సింహాసనము. అక్కడ మానవ జాతిలో విధేయత చూపించిన వారిని, విధేయత చూపించనివారిని వేరు చేయును. ఇప్పుడు వారు ఆయా జనాంగములలో దేశములలో, కుటుంబములలో కలసి జీవించు చున్నారు. గొల్లవాడు గొర్రెల నుండి మేకలను వేరు చేయునట్లు ఆ దినమందు ఆయన వారిని వేరు చేయును. గొర్రెలుతన కుడివైపునను, మేకలను తన ఎడమవైపునను నిలువ బెట్టును. అయితే ఆయన ఎడమ వైపు నుండు అవిధేయులు నిత్య శిక్షకు పోవుదురని ఆయన చెప్పెను.

గనుక ప్రియులారా, మేకలతో నిత్యము మనము శిక్షలో పడియుండ కుండా ఉండాలంటే ఇప్పుడు మనము వారితో పోకూడదు. నేను మంచి గొర్రెల కాపరినని యేసు తన్ను గూర్చి చెప్పుకొన్నారు (యోహాను 10:11). మరియు గొర్రెలు ఆయన స్వరము వినునని ఆయన వారికి నిత్యజీవము మొసగుదునని చెప్పారు.

గొర్రెలు నమ్మకతకలిగి, లోబడి యుండు సాదుజంతువులు. అవి గొర్రెల కాపరి వెంబడి వెళ్ళును. మేకలు తిరగబడునవి, క్రమశిక్షణ లేనివి. గొర్రెల కాపరి చిత్తానికి వ్యతిరేకముగా ప్రవర్తించునవి. ఈ లోకసంబంధమైన మేకలు అవిధేయులు, ఉదాసీనులు, దేవుని చింతనలేనివారు, వారి ఆత్మలను గూర్చి జాగ్రత్తగల వారు కారు. ఇతరులను గూర్చి చింతించు వారు కారు. నిత్యశిక్షకు పాత్రులు. నీవు మేకలతో వెళ్లవద్దు!

–పెర్రీహాల్

# ప్రభువు శోధన

## ( The Temptation of the Lord )

ఇవి మత్తయి 4, లూకా 4, మార్కు 1లో క్లుప్తీకరించబడినవి. క్రీస్తు 40 దినములలో ఆయన అనేక రీతులు, మనవలే శోధింపబడెను కాని పాపము లేకుండా నుండెను. మన వలెనే అను మాట (హెబ్రీ2:16 –18) మనకు ధైర్యము నియ్యవలయును. "దేవుని కుమారుడవైతే"– ఇది సవాలు. ఈయన నా ప్రియ కుమారుడు అని దేవుడే పలికెను. అయినను ఈ సవాలులో సాతాను యొక్క ధైర్యము కన్పించుచున్నది. లోకములో ఆహార సమస్య ఉన్నది. ప్రజలకు ఆహారము పెట్టు అప్పుడు నిన్ను వెంబడింతురు. ఆయన రొట్టెవలన సమస్య తీరదు అని సాతాను సలహా నిరాకరించెను. నీవు అద్భుతముల ద్వారా ప్రజలను ఆకర్షించిన వారు నిన్ను వెంబడిం చుదురు. దేవాలయ శిఖరము నుండి క్రిందికి దుముకుము. అది చాలా ఎత్తయినది నీకు ఏహానియు తగల కుండా దేవుడు చేయును అని చెప్పగా నీవు దేవుని శోధించుట పాపము అని ప్రభువు జవాబిచ్చెను. మూడవ ప్రయత్నం మేమనగ నీవు రాజ్యములను ఏలినచో వారు నిన్ను వెంబడింతురు, ఈ రాజ్యముల నావి, నాకు నమస్కరించినచో అనగా నాకు లోబడినచో నీకిత్తును అనెను. నమస్కారము పొంద దగినవాడు దేవుడే. నీ పద్ధతులలో నేను రాజ్యముల నేలను. నేను ఏలునది ఈలోక రాజ్యములు కాదు. ఆధ్యాత్మిక రాజ్య స్థాపనకై వచ్చితిని. అది దేవుడే కొన సాగించును, అని ఆయన పలికెను. అంతటతో సాతాను తన ప్రయత్నము మాన దలచలేదు. సమయము వచ్చు వరకు (లూకా 4:3) విడిచిపోయెను అని వాక్యములో గలదు. సాతానుకున్న పట్టుదల మనకు పాఠము నేర్పు చున్నది. అపవిత్ర కార్యములు జరిగించుటకు సాతానుకు అంత పట్టుదల ఉన్నచో దేవుని పరిశుద్ధ సేవలో ఉన్న మనకెంతో విశేషముగా

పట్టుదల ఉండవలెనుగదా. ఆదాము హవ్వల శోధనకు, వీటికిని పోలికలు గలవు.

1. రాళ్లు రొట్టెలుగా చేయుట - శరీరాశ.

2. దేవాలయ శిఖరము నుండి దుముకుట - నేత్రాశ

3. లోక రాజ్యములు చేపట్టుట - జీవపుడంబము.

నేడువెవ్వేరు రీతుల శోధింప బడు మనకును ఆయన మాదిరిగా నున్నారు (హెబ్రీ 2:17,18). అప్పుడు జరిగినదేమి? వారి కండ్లు తెరువబడెను గాని వారు దేవతలవలే లేరు. తమకు తాము దయ్యములవలె కాన్పించిరి. ఎంతో ఆశాభంగము! ఇంకా జరిగిన దేమి? తాము దిగంబరులమని తెలిసి కొన్నారు. అంజూరపు ఆకులతో తమ దిసమొలలను కప్పుకొని చెట్లు చాటున దాగిరి. సాయంకాల సమయమున యెహోవా దేవుడు వారిని పలుకరింప వచ్చెను. వారిని దర్శించుట నిత్యము జరుగుచుండునేమో.

యెహోవా ఆదామా నీవెక్కడు న్నావు? అని అడిగినపుడు భయపడి దాగుకొంటిని అని జవాబిచ్చెను. భయము అనునది వారిని ఆవరించి నది నాటి నుండి నేటి వరకు లోక మందంతయు భయమను నది లేని వారు లేరు. మనము పాత, క్రొత్త నిబంధనలకు పోలికలు తారతమ్యములు కనుగొనుట సరియైన పద్ధతి కాకపోవచ్చు. నేను చూడగలిగినదేమనిన పాతనిబంధన, "భయము" తో ప్రారంభించినది. కాని భయపడ కుడి అనుమాటలతో క్రొత్త నిబంధన ప్రారంభించినది (లూకా 2:10). మరియు కీర్తనల గ్రంధములో అనేక చోట్ల భయమును తొలగించు దేవుని అభయవాక్కులను కనుగొందుము. వారు తమ నేరములను సూటిగా ఒప్పుకొనలేదు. ఆదాము, స్త్రీ వలన తింటిని అనియు, స్త్రీ సర్పము వలన తింటిని అనియుచెప్పి తమ నేరమును తప్పించుకొనజూచిరిగాని, అట్లు చేయుట వలన అది హెచ్చగునేగాని తగ్గదు. అనేకులు ఈ దినములలో కూడ ఏదో ఒకవంక జెప్పజూతురు గాని వారి నేరము హెచ్చగునేగాని తగ్గదు.

# వారి శిక్షలు

1. సర్పమునకు నేలప్రాకుట, మన్ను తినుట. అప్పటి వరకు సర్పమునకు కాళ్లుండి యుండ వచ్చును.

2. స్త్రీకి ప్రసవవేదన

3. ఆదాముకు – చెమటూర్చుట

4. భూమికి – నీ వలన భూమిని కూడ శపించు చున్నాను. విత్తనము లేక అవి గచ్చపొదలను ముండ్ల పొదలతోను నిండియుండును. మరియొక శిక్ష–తోట నుండి తరిమి వేయబడుట. స్త్రీ, పురుషులిరువురు ఆకులతో తమ దిసమొలను కప్పు కొనిరి. అయితే దేవుడు వారికి చర్మపు చొక్కాయిలు తయారు చేసెను. వారికి చర్మపు చొక్కా యిలిచ్చుటకు జంతువు లను సంహరించవలయును. దేవుడట్లు జరిగించి యుండును. తరువాత కాలములో మానవుల పాపములను కప్పుటకు దేవుడు తన కుమారుని ద్రూనున చంపుట కది సూచన యై యుండును.

ఆ తోటలో 3విధములైన చెట్లు గలవు.

1. ఆహారమునకు పనికి వచ్చునవి అనేకములు గలవు.

2. మంచి చెడ్డల తెలివినిచ్చు చెట్టు.

3. జీవవృక్షము. ఇదియే మహా ప్రమాదము తెచ్చునది.

స్త్రీకి – హవ్వ అను పేరు ఆదాము యిచ్చెను. ఇంత వరకు ఆ పేరు లేదు. ఈమె జీవముగల ప్రతి వానికిని తల్లి. జీవముగలువారెవరు? రక్షణ పొందు ప్రతివాడు జీవముగల వాడే. తల్లి ఎవరు? సంఘమే. ఇది ఆదాము నుండి వెలువడిన గొప్ప ప్రవచనము గదా. మన వంటివాడా యెను. మనము అను బహువచన మెవరికి చెందును? మేము తండ్రి కుమార పరిశుద్ధాత్మలను త్రియేక

దేవుడే గదా. అతడు చేయి చాపి, జీవవృక్ష ఫలములు తినును కనుక వానిని బయటకు తోలివేతును అని దేవుడు పలికెను. జీవవృక్ష ఫలములు తింటే ఆదాము ఏమి కాగలడు? మరణము అతని ముట్టదు. అతని సంతానము తరతరములుండును. ప్రపంచము వివేచించబడలేని జనులతో నిండియుండును. అది ఎంత వింత ఘోరమైన దృశ్యము. ఆ విషయములో దేవుడు నిస్సహాయుడు. అది నివారించుటకై అనగా ఆదాము ఆ పండ్లు ముట్ట కుండుటకై అతనిని తోట నుండి తరిమివేసి అటు ఇటు తిరుగు ఖడ్గజ్వాలను ఏర్పాటు చేసెను.

"అప్పుడు దేవుడైన యెహోవా - ఇదిగో మంచిచెడ్డలను ఎరుగునట్లు ఆదాము మనలో ఒకని వంటి వాడాయెను. కాబట్టి అతడు ఒకవేళ తన చెయ్యి చాచి జీవవృక్ష ఫలమును కూడ తీసికొని తిని. నిరంతరము జీవించునేమో అని దేవుడైన యెహోవా అతడు ఏ నేల నుండి తీయబడెనో దాని సేద్యపరచుటకు ఏదెనుతోటలో నుండి అతని పంపివేసెను. అప్పుడాయన ఆదామును వెళ్ళగొట్టి ఏదెను తోటకు తూర్పు దిక్కున కెరూబులను, జీవ వృక్షమునకు పోవు మార్గమును కాచుటకు ఇటు అటు తిరుగుచున్న ఖడ్గ జ్వాలను నిలువబెట్టెను" (ఆది.కా.3: 22-24). ఇది మన యెడల దేవుని అపార ప్రేమ గదా. దేవుడు లోకమును ఎంతో ఎంతో ప్రేమించెను అనుట తగును గదా. ఏదేను తోటలో జీవవృక్ష ఫలములు మానవుడు తినకుండా అడ్డు పరచిన దేవుడు మనము పరిమపురికి చేరునప్పుడు మనకై దాచియుంచిన జీవవృక్షఫలములకై ఆయనకు కృతజ్ఞత చెల్లింతుము (ప్రకటన 22:2,14).

– కీ.శే॥టి. జ్ఞానానందము,
కాకినాడ

# సంక్షిప్త వార్తలు

కాకినాడలో యున్న సత్యవాణి - క్రీస్తుసంఘము 2018 నూతన సంవత్సరములో ప్రార్థన పూర్వకముగా ప్రవేశించిరి. 2017 డిశంరు 31వ తేదీ రాత్రి 7 గంటల నుండి 2018 జనవరి మొదటి తేదీ ప్రవేశించు వరకు సంఘమంతయు కీర్తనలు పాడుచు, బైబిలు అంశములను ధ్యానించుచు, ప్రార్థనలో గడుపుచు క్రొత్త సంవత్సరములో ప్రవేశించిరి. డిశంబరు 31వ తేదీ ఆదివారం స్థానిక సంఘములో 7 గురు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి. జనవరి 2018 మొదటి ఆదివారము ఇద్దరు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి.

2018 జనవరి 5వ తేదీ నాడు కర్నాటకలో బల్లారిలో యున్న క్రీస్తు సంఘము ప్రత్యేక సువార్తకూటము ఏర్పాటుచేసిరి. సోదరులు చుక్కా జేకబ్ గారు అక్కడ చక్కటి వాక్యపరిచర్య చేసిరి. ఆ సందర్భముగా కన్నడ భాషలోముద్రించబడిన "సువార్త ప్రసంగములు" అను పుస్తకమును ఆయన ఆవిష్కరించిరి. ఆ పుస్తకమును కన్నడలోనికి తర్జుమా చేయుటలోను, ముద్రణలోను సోదరులు రత్నాకర్ గారు ఎంతో కృషిసల్పిరి. బళ్లారి ప్రాంతములోయున్న కన్నడ సహోదరులు చుక్కా జేకబ్ గారి రాకవలన ఎంతో ప్రోత్సహించబడిరి.

2018 జనవరి మొదటివారమంతయు అల్లవరం మండలము దేవగుప్తములో యున్న సంఘము, పరిసర స్థానిక సంఘములు సువార్త కూటములు జరుపుచు, సంఘములను హెచ్చరించుచు గడిపిరి. 2018 జనవరి మొదటి తేదీ నాడు దేవగుప్తములో యున్న సంఘము గొప్ప స్తుతి ఆరాధన జరిపించిరి. సంఘస్థులు, స్థానికులు హాజరై ప్రభువును స్తుతించిరి. దేవగుప్తములో అనేక సంవత్సరములుగా సోదరులు యన్. ఏలియా గారు సత్యవాక్యమును చాటుచు దేవునికి గొప్ప కృషి సల్పిరి. తత్ఫలితముగా పరిసర గ్రామములలో అనేక స్థానిక సంఘము లేర్పడినవి. ఆయన కుమారుడు యన్. జగ్‌జీవన్ రాజు గారు కూడ చక్కటి తర్ఫీదునొంది ప్రభువు పనిలో ఏలియాగారికి సహకారిగాయున్నారు.

2018 జనవరి 5వ తేదీన అదే ప్రాంతములోయున్న మొల్లిపాలెంలోను, 8వ తేదీన సామంతకుర్రులోను స్తుతికూటములు ఏర్పాటు చేయబడెను. పై మూడు ప్రదేశములలో సోదరులు యన్. ఏలియా, కె.ఐజక్, సి.హెచ్. యేసుదాసు గార్లు, యన్. జగ్‌జీవన్‌రాజు గారును గొప్ప వాక్యపరిచర్య చేసిరి. తూర్పుగోదావరి జిల్లా డెల్టాప్రాంతములోయున్న క్రీస్తుసంఘముల మధ్య యన్.

ఏలియా గారి పరిచర్య ప్రశంసనీయము.

2018 జనవరి 8 నుండి 15వ తేదీ వరకు రిక్కీగూటం గారు హైదరాబాదులో యుండి అటు తెలంగాణాలోను ఇటు హైదరాబాద్‌లోను పలుచోట్ల వాక్యపరిచర్య చేసిరి. కుటుంబసమేతముగా ఆయన అక్కడకు వెళ్ళుట జరిగినది.

2018 జనవరి 13వ తేదీ నాడు విశాఖజిల్లా పాయకరావుపేటలో యుండి తుని, తిమ్మాపురంలలో సువార్తచేయుచున్న సోదరులు యి. అబ్రాహాము గారు నిర్మించిన నూతన భవనములో మొట్టమొదటి సుత్తికూటము జరిగెను. ఆ సందర్భముగా జాషువాగూటం గారు సతీసమేతముగా హాజరై మంచి వాక్య సందేశమునిచ్చిరి. వచ్చిన వారందరికీ యి. అబ్రాహాము దంపతులు మంచి విందునేర్పాటు చేసిరి.

2018 జనవరి 26,27,28 తేదీలలో రిక్కీగూటం గారు విజయవాడ ప్రాంతములో యుండి రోటరీ సంబంధమైన మీటింగ్‌లకు హాజరవుటయే గాక, క్రీస్తు సంఘములను కూడ దర్శించిరి మరియు వాక్యపరిచర్య చేసిరి.

RIN Regd. No. 69973/98
Postal Regd. No. AP/KD-02/2018-2020

From :
SATYAVAKKU
P.O. Box 80, Kakinada - 533001

Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambamurthy St., Kakinada - 533 004